గ్రామస్థాయి నుంచి కార్పొరేట్ వైద్యం సీఎం లక్ష్యం

విశాలాంధ్ర-పామూరు : గ్రామస్థాయి నుండి పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలన్న లక్ష్యముతో ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభినందనీయమన్నారు. గురువారం మండల ంలోని మోపాడు గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ ఫిజీషియన్ కార్య క్రమం హుస్సేన్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామంలో వైద్యులు రోగు లను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చప్పిడి వరలక్ష్మి, జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయక్ రసూల్, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, గంధం మార్కు, స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

రైతుల సమస్యలను సకాలంలో పరిష్కరించండి

దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. దర్శిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నూతన తహసీల్దార్ ఎండి నయీమ్ అహ్మద్ మర్యాద పూర్వకంగా కలిశారు. తహసీల్దార్‌కు పలు సూచనలు సలహాలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సేవలను సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయ సేవలను ప్రజలకు చేరువ చేసి ప్రజలను చైతన్యవంతులు చేయాలన్నారు.

నూతన తహసీల్దార్‌గా ప్రవీణ్‌కుమార్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండల నూతన తహసీల్దార్‌గా కె.ప్రవీణ్ కుమార్ గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈయన వెలిగండ్ల మండలం డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై తహశీల్దార్‌గా ఇక్కడికి బదిలీ అయ్యారు. ఇప్పటివరకు ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసిన ప్రసాద్‌రావును ఉన్నతాధి కారులు విధులనుంచి డిస్మిస్ చేయడం జరిగింది. విధుల్లో చేరిన తహశీల్దారును మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రకాష్ వీఆర్వోలు సిబ్బంది పరిచయం చేసుకొని పూల బోకే ఉంచి అభినందనలు తెలిపారు.

వృద్ధులకు ఉచిత వైద్యసేవలు

విశాలాంధ్ర-ఒంగోలు : గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘంప్రకాశం జిల్లాఒంగోలు శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం లాయర్ పేటలోనివిశ్వసివిక వృద్ధుల ఆశ్రమం నందుషుగర్ పరీక్ష,బీపీ పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది.వంట సరుకులు కూడా ఇవ్వడం జరిగింది.జిల్లా ప్రధాన కార్యదర్శి బాలచంద్రం మనవరాలు పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.గత 11 నెలల నుండి ఈ వృద్ధుల ఆశ్రమంలోప్రతి నెల పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షుడు బట్టు బాలాజీ రావుజిల్లా కోశాధికారిరాజగోపాల్ పట్టణ అధ్యక్షులు సుధాకరరావుకార్యదర్శి రమేష్ మహిళా కమిటీ అధ్యక్షులుఆంటోనీ రాణికార్యదర్శి శాంతిమహిళా సభ్యులు మరియు సంఘ ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా శివన్న జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-దర్శి : దర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకలను దరిశి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బూచేపల్లి అభిమానులు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం శివన్న జన్మదిన కేకును కట్ చేసి పలువురికి పంచిపెట్టి శుభా కాంక్షలు తెలిపారు. అదే విధంగా రెడ్డి కాంప్లెక్స్ వద్ద శివన్న జన్మదిన కేకును కట్ చేసి పంచిపెట్టారు. దర్శి పట్టణ ప్రజలు మరియు పరిసర ప్రాంత ప్రజలకు అన్నదానం నిర్వహించారు. వైఎస్ఆర్సీపి నాయకులు, బుచేపల్లి అభిమానులు ప్రజా మన్ననలను పొందిన శివప్రసాద్‌రెడ్డి పార్టీ కార్యకర్తలు నాయకుల నడుమ ఘనంగా జరుపుకున్నారు. మనసున్న నాయకుడిగా ప్రజాసంక్షేమ కోసం పాటుపడే నాయకుడిగా దర్శి నియోజకవర్గ ప్రజలపై ఆదరాభిమానాలు చూపిస్తూ సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవదానం, చింతలపూడి శ్రీనివాస్, తిరుమల శ్రీనివాస్‌రెడ్డి, భవనం మురళి, బాపిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా పందిటి కృష్ణయ్య వర్ధంతి

విశాలాంధ్ర-పామూరు : పట్టణ తెలుగు యువత అధ్యక్షులు పందిటి హరీష్ తండ్రి దస్తావేజుల రైటర్ క్రీస్తు శేషులు పందిటి కృష్ణయ్య వర్ధంతి వేడుకలను గురువారం కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం దేవాలయ వీధిలోని పాత పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని చింతలపాలెం ఎస్సీ పాలెంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాజీ జెడ్పిటిసి బొల్లా మాల్యాద్రి చౌదరి జ్ఞాపకార్థం మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు డోలా శేషాద్రి ఆధ్వర్యంలో ప్లేట్లు పంపిణీ చేసి భోజనం ఏర్పాటు చేశారు.

డ్రగ్స్ నియంత్రణపై ఉక్కుపాదం మోపాలి

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జిల్లాను మాదకద్రవ్య రహితంగా మార్చడంలో సంబంధిత శాఖలు సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి మాదకద్రవ్య నివారణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాల సాగు, రవాణా, వినియోగాన్ని కట్టడి చేసేందుకు శాఖల పరంగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని చెప్పారు. మాదగ ద్రవ్యాల వినియోగం వలన ఎదు రయ్యే ఆరోగ్య సమస్యలు, తద్వారా కుటుంబ వ్యవస్థ దుతలేం కావడం వంటి అంశాలపై విద్యాసంస్థలలో అవగాహన కల్పించేలా కార్యక్రమాలు రూపొందించాలని ఆయన ఆదేశించారు. జిల్లాలోని మెడికల్ షాపులు, ఇతర చుకాణాలలో ఎలాంటి మాదకద్రవ్యాలు, నిషిద్ధమైన మందులను విక్రయించ కుండా డ్రగ్స్ ఇన్ స్పెక్టర్ మరిన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ సాగును నివారించి సదరు రైతులకు ప్రభుత్వ పథకాల -ద్వారా జీవనోపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మరియు అటవీ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడంపై పోలీసు శాఖ మరింత దృష్టి పెట్టాలని కలెక్టర్ చెప్పారు. ఎస్.పి. శ్రీమతి మలికా గర్గ్ మాట్లాడుతూ గంజాయి, నాటు సారాపై ప్రత్యేక నిఘా ఉంచామని చెప్పారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాలలో గంజాయి సాగు ద్వారా అక్రమ పద్ధతిలో డబ్బు సంపాదించాలనుకునే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా వారికి జీవనోపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాలను సాగు చేసినా, వినియోగించినా అలాంటి వారిపై చట్టపరంగా తీసుకునే చర్యల గురించి "సంకల్పం" అనే కార్యక్రమం ద్వారా కాలేజీలలో కల్పిస్తున్న అవగాహన ద్వారా వస్తున్న మార్పును ఈ సందర్భంగా ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.పి. నాగేశ్వరరావు, ట్రైనీ ఐ.పి.ఎస్. అధికారి అంకితా సురానా, డ్రగ్స్ విభాగ సహాయ సంచాలకులు జ్యోతి, ఒంగోలు ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, కనిగిరి ఆర్.డి.ఓ అజయ్ కుమార్ జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఇన్ఛార్జ్ డి.ఎం.హెచ్.ఓ. సురేష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఏ.ఎల్. ఎస్. కోఆర్డినేటర్ వి.సుబ్బారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వైద్యరంగ అభివృద్ధికి ప్రాధాన్యం

వైద్యరంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తూ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం పల్నాడు జిల్లా చిలకలూరి పేటలో అంతనంగా ప్రారంభించారు. దీనికి అనుబంధంగా కొత్తపట్నం మండలం గుండమాల గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇస్తున్న ప్రభుత్వం, వారి అనారోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే వారి స్వగ్రామంలోనే గుర్తించేలా చర్యలు చేపట్టిందన్నారు. ఇందుకోసం ప్రతి మండలానికి కనీసం రెండు ప్రాదమిక ఆరోగ్య కేంద్రాలు, పీహెచ్.సి.లు కేటాయించి, ప్రతి పి.హెచ్.సి.లో ఇద్దరు. డాక్టర్లను నియమించినట్లు చెప్పారు. వీరిలో ఒకరు పి.హెచ్.సి.లో ఉంటే మరొకరు ప్రతి రోజూ తనకు కేటాయించిన గ్రామాలలోని విలేజ్ హెల్త్ క్లినిక్, పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి వైద్య సేవలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు. వైద్యుడు ఇలా తనకు కేటాయించిన అదే గ్రామాన్ని నెలలో కనీసం రెండు సార్లు సందర్శించి వైద్య సేవలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ విధానం ద్వారా సదరు రోగి ఆరోగ్య స్థితిగతులపై వైద్యునికి పూర్తి అవగాహన ఉండడంతో మెరుగైన చికిత్స అందించడం సులువవుతుందని కలెక్టర్ వివరించారు. ప్రతి విలేజ్‌లో 14 రకాల వైద్య పరీక్షలు చేస్తారని. 105 రకాల మందులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. మెరుగైన వైద్యం అవసరమైన వారిని ఆరోగ్య శ్రీ నెట్వర్క్ తరలించేలా చూస్తారని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మార్చి వైద్యరంగంలో ఏ.పి ముందంజలో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. మాధవీలతి పాల్గొన్నారు.

బూచేపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దద్దాల

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ కుమారుడు మంచి మనిషి స్నేహశీలి అయిన దర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని గురువారం వారి స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు. దద్దాల నారాయణ మాట్లాడుతూ అన్న మీరు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపు కోవా లని రాజకీయంగా మంచి స్థాయిలో ఇంకా ఎదగాలని దద్దాల నారాయణ మనస్ఫూర్తిగా తెలియజేశారు.

పాము కాటుకు యువ రైతు మృతి

విశాలాంధ్ర-దర్శి : చందలూరుకి చెందిన యువ రైతు పాముకాటుకు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు అందించిన వివరాల మేరకు మిరప పొలంలో పాము కాటుకు గురైనట్లు చెప్పారు. ఆసు పత్రిలో మృతి చెందారని భార్య పిల్లలు ఉన్నారని కుటుంబ పోషకుడు మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలము కున్నాయని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

ఇంటివద్దకే ప్రభుత్వ నాణ్యమైన వైద్యసేవలు

- రాష్ట్రంలో విద్య వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత
- మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రాష్ట్రంలో విద్య వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. రాష్ట్రంలో నూతనంగా నిర్వహించబోతున్న "ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం" ప్రారంభోత్సవ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గంలోని గంగుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా మీ ఊరిలోనే మీ వద్దనే ఉచిత వైద్యం అందించేలా జగనన్న ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. గతంలో వైద్యం కోసం డాక్టర్లు కూడా లేని ఆసుపత్రుల చుట్టూ తిరిగి పడిగాపులు కాస్తూ డబ్బు, సమయం వృధా చేసుకునే దుస్థితికి చరమగీతం పాడుతూ, ప్రతి ఒక్కరికీ మంచి ఆధునిక వైద్యం, ఉచితంగా గ్రామంలోనే అందించే కార్యక్రమానికి జగనన్న ప్రభుత్వం ఈరోజు శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు. మంచానికే పరిమితమైన రోగులకు సైతం వారి గ్రామంలోనే, వారి గడప వద్దనే అవసరమైన వైద్యం అందజేయాలన్న తపనతో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని రూపొందించారని అన్నారు. 104 వాహనంతో అనుసంధానం చేసి, ఒక డాక్టర్ పిహెచ్.సి.లో ఉంటే మరో డాక్టర్ ప్రతిరోజు తనకు కేటాయించిన గ్రామాలలోని డాక్టర్ వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను సందర్శించి వైద్య సేవలు అందిస్తారని అక్కడ ఆశా కార్యకర్త, ఏఎన్ఎంలు ఇతర సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. తనకు కేటాయించిన అదే గ్రామాన్ని నెలలో కనీసం రెండుసార్లు సందర్శించి వైద్య సేవలు అందిస్తారని, ఒకే వైద్యుడు పలుమార్లు అదే గ్రామంలో ఉన్న పేషెంట్‌ను సందర్శించడం ద్వారా, ఆ డాక్టర్‌కు ఆ పేషంట్ హెల్త్ ప్రొఫైల్ మీద పూర్తి అవగాహన ఉండటంతో మెరుగైన చికిత్స అందించడం సులభతరం అవుతుందన్నారు. చికిత్స కంటే ముందుగానే వ్యాధి నివారణ చేయాలనేది సీఎం లక్ష్యమని అన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రం వద్ద వైద్య అధికారులు, సిబ్బంది పేర్లు ఫోన్ నెంబర్లు బోర్డు లు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. మీకు ఏదైనా అత్యవసర అవసరం ఏర్పడితే 104కు కాల్ చేయటం ద్వారా వైద్యుల సలహాలు, సూచనలు కూడా చేస్తారని చెప్పారు. ఏయంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాస రెడ్డి, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యం కోసమే 'ఫ్యామిలీ డాక్టర్'

డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్

విశాలాంధ్ర-దర్శి : ప్రజల సంక్షేమంతో పాటు ప్రజా ఆరోగ్య ముఖ్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ పథకమని దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. గురు వారం దర్శి మండలం బొట్లపాలెం గ్రామంలో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని రకాల రుగ్మతలకు ఉచిత మందులతో పాటు పరీక్షలు నిర్వహించి ఇంటి వద్దకే వైద్యులు వచ్చి పరిశీలించి వారికి మందులు అందజేస్తారని వైద్య సదుపాయాలు అందిస్తారని చెప్పారు. గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలోని పలువురు వృద్ధులకు వైద్య సేవలో భాగంగా వారికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

104 వాహనాన్ని ప్రారంభించారు

గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలు అందించేందుకు 104 వాహనాన్ని ప్రభుత్వం నూతనంగా దర్శి మండలానికి అందజేశారు. శాసనసభ్యులు డాక్టర్ వేణుగోపాల్ ఆ వాహనాన్ని జండా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 104 వాహనంలో అత్యధిక సదుపాయాలు కల్పించబడ్డాయని బిపి షుగర్ పరీక్ష నిర్వహించి డాక్టర్ల సలహా మేరకు మందులు అందజేస్తారని చెప్పారు. ఎంపీపీ గొల్లపాటి సుధారాణి, వైసిపి నాయకులు అచ్చయ్య, ఏఎంసి చైర్మన్ వై వి సుబ్బయ్య, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, తాళ్లూరు మాజీ జెడ్పిటిసి వెంకరెడ్డి, బీసీ రెడ్డి రమణారెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ కుమారుడు మంచి మనిషి స్నేహశీలి అయిన దర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం హను మంతునిపాడు మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ ఆధ్వర్యంలో శివప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ప్రభుత్వ పాఠశాలల్లో 200 మంది విద్యార్థిని, విద్యార్థులకు దద్దాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వీట్లు, హాట్, ఎగ్ పఫ్‌లు, విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. దద్దాల నారాయణ మాట్లాడుతూ శివ ప్రసాద్‌రెడ్డి అన్న ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాజకీయంగా మంచి స్థాయిలో ఉండాలని దద్దాల నారాయణ కోరారు.

ఘనంగా వరికూటి కోటమ్మ సంస్మరణ సభ

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని కారుమంచి గ్రామంలో వైయస్సార్ పార్టీ కొండేపి నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు మాతృమూర్తి కోటమ్మ సంస్మరణ సభకు కొండేపి నియోజకవర్గ ఆరు మండలాల అధికారులు ప్రముఖులు వైయస్సార్ అభిమానులు కార్యకర్తలు అధికారులు విచ్చేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం 10 వేల మందికి భోజనం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు సోదరుగుంట హరిబాబు, శ్రీహరి బాబు, బీనిడి ఉదయ్ కుమార్, వెంకటరావు, అది సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

13న ఒంగోలు రానున్న కంచి పీఠాధిపతి

విశాలాంధ్ర-ఒంగోలు : కంచి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామీ ఈ నెల 13వ తేది గురువారం సాయంత్రం ఒంగోలు వస్తున్నారని స్వాతి గ్రానైట్ అధినేత గూడా రాంమోహన్, వేదపండితులు మఠంపల్లి దక్షిణామూర్తి సంయుక్తంగా తెలిపారు. గురువారం ముంగమూరు రోడ్ లోని గూడా వారి స్వగృహం అయిన శ్రీ మహాలక్ష్మి నిలయం లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ శంకర భగవత్పాదాచార్య పరంపరాగత మూలామ్నాయ సర్వజ్ఞ పీఠానికి 70వ పీఠాధిపతి అయిన విజయేంద్ర స్వామి వారు ధర్మ యాత్ర లో భాగంగా ఒంగోలు వస్తున్నట్లు తెలిపారు.4 రోజులపాటు శ్రీ మహాలక్ష్మి నిలయంలో భక్తులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. శ్రీ మహా త్రిపుర సుందరి సమేత చంద్ర మౌళీశ్వర స్వామికి ప్రతి నిత్యం అభిషేకం, త్రికాలార్చన, విశేష అర్చనలు స్వామి వారు నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం స్వామివారి మంగళా శాసనాలు అందరు తీసుకోవలసిందిగా కోరారు. స్వామి ఒంగోలు వస్తున్న సందర్భంగా స్థానిక శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి రాజ శ్యామల యాగం చేయ సంకల్పించినట్లు మఠంపల్లి దక్షిణా మూర్తి తెలిపారు. వారి కోరిక మేరకు స్వామి వారిని సంప్రదించిగా స్వామివారు అందుకు అంగీకరించారని తెలిపారు. ఎమ్మెల్యే సంపూర్ణ సహకా రంతో ఈనెల 11వ తేదీ యాగం మొదలుపెడుతున్నట్లు తెలిపారు. 14 వతేది స్వామివారు పూర్ణ హుతి చేస్తారని తెలిపారు.

ఆర్కిడ్ సంతాన సాఫల్య కేంద్రాన్ని ప్రారంభించిన దామచర్ల

- పాల్గొన్న రాజకీయ నాయకులు జిల్లా, నగరంలోని వైద్యులు, గ్రామీణ వైద్యులు, పుర ప్రముఖులు హాజరు

హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న దామచర్ల

జ్యోతిప్రజ్వలన చేస్తున్న డాక్టర్ విజయరాఘవరావు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరంలోని 60 అడుగుల రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్కిడ్ ఫెర్టిలిటీ సెంటర్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, ఆయన సతీమణి దామచర్ల నాగసత్య లతలు ప్రారంభించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ ఒంగోలులో అన్ని హంగులతో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అత్యాధునిక పరికరాలు, అన్ని వసతులతో ఆర్కిడ్ సంతాన సాఫల్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బిడ్డలు లేని దంపతులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆర్కిడ్ సంతాన సాఫల్య కేంద్రం అధినేత్రి డాక్టర్ సింధూర సింగు మాట్లాడుతూ తమ హాస్పిటల్ లో దీర్ఘకాలిక సంతానలేమితో బాధపడే వారికి, క్యాన్సర్ వ్యాధితో బాధపడే వారికి సంతాన సాఫల్యతకు సంబంధించిన చికిత్సను దాతల కణాలతో సంతాన సాఫల్యతకు తగిన చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ధరల్లో సంతాన సాఫల్య వైద్యాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. తమ హాస్పటల్లో 13 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన ఎంబ్రియాలజిస్ట్ వారి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విజయ హాస్పిటల్ అధినేత, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ సింగు విజయ రాఘవరావు హాస్పటల్ ను సందర్శించి ఆర్కిడ్ సంతాన సాఫల్య కేంద్రం అధినేత్రి డాక్టర్ సింధూరకు అభినందనలు తెలిపారుఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్‌తో పాటు జిల్లాలోని, ఒంగోలు నగరంలోని ప్రముఖ హాస్పిటల్స్ అధినేతలు, వైద్యులు, గ్రామీణ వైద్యులు, పుర ప్రముఖులు, తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, జనసేన, బిజెపి సిపిఐ, సిపిఎంతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

SHAMS-UL-ULOOM COLLEGE OF EDUCATION
(Recognised by N.C.T.E Bangalore, Affiliated to A.N.U, Guntur, A.P)
Ongole Road, Podili- 523240, Prakasam Dist.
Email: shamsululoombedpodili@gmail.com
(Admissions Notification for B.Ed. "A" & "B" Category Seats Applications are Invited from Eligible Candidates for Management Quota (Cat-B) and Cat-A/left Over seats (Spot Admissions) for the Academic Year 2022-2023.
Category A Seats 75 & EWS-10
Category B Seats 25
Total Vacancies 110
Apply along with relevant certificates copies should submit in the college Office on any Working day by Online in College Website/Post/mail on or before 08-04-2023 for Selection of Candidates.
Note: Preference will be given to the A.P State Candidates and left Over Seats Will be allotted to the Other State Candidates.
CELL NO: 949037760, 9490386895
Secretary & Correspondent

SHAMS-UL-ULOOM COLLEGE OF EDUCATION
(Recognised by N.C.T.E Bangalore, Affiliated to A.N.U, Guntur, A.P)
Darimadugu (vi), Markapur (Mdl) Prakasam (Dt) – 523316
Email: shams.@gmail.com
(Admissions Notification for B.Ed. "A" & "B" Category Seats Applications are Invited from Eligible Candidates for Management Quota (Cat-B) and Cat-A/left Over seats (Spot Admissions) for the Academic Year 2022-2023.
Category A Seats 75 & EWS-10
Category B Seats 25
Total Vacancies 110
Apply along with relevant certificates copies should submit in the college Office on any Working day by Online in College Website/Post/mail on or before 08-04-2023 for Selection of Candidates.
Note: Preference will be given to the A.P State Candidates and left Over Seats Will be allotted to the Other State Candidates.
CELL NO: 9959520547, 9912647869
Secretary & Correspondent

ROYAL COLLEGE OF EDUCATION
(Recognised by N.C.T.E Bangalore, Affiliated to A.N.U, Guntur, A.P)
Idupur (vi), Markapur (Mdl) Prakasam (Dt) – 523316
Email: royal.@gmail.com
(Admissions Notification for B.Ed. "A" & "B" Category Seats Applications are Invited from Eligible Candidates for Management Quota (Cat-B) and Cat-A/left Over seats (Spot Admissions) for the Academic Year 2022-2023
Category A Seats 37 & EWS-5
Category B Seats 13
Total Vacancies 110
Apply along with relevant certificates copies should submit in the college Office on any Working day by Online in College Website/Post/mail on or before 08-04-2023 for Selection of Candidates.
Note: Preference will be given to the A.P State Candidates and left Over Seats Will be allotted to the Other State Candidates.
CELL NO: 9959520547, 9912647869
Secretary & Correspondent

జిల్లా జడ్జిగా ఎంపికైన కొమరోలు వాసి

విశాలాంధ్ర-కొమరోలు : జిల్లా కొమరోలు మండలం రెడ్డిచర్ల గ్రామానికి చెందిన బందెల అబ్రహం జిల్లా జడ్జిగా ఎంపికయ్యారు. ఇటీవల జిల్లా జడ్జి అర్హత పరీక్షలు రాసిన అబ్రహం పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి జిల్లా జడ్జిగా ఎంపికయ్యారు. అబ్రహం గిద్దలూరు కోర్టులో లాయర్‌గా విధులు నిర్వహిస్తూ జిల్లా జడ్జి నియామకానికి పరీక్షలు రాశారు. ప్రస్తుతం అబ్రహం వినుకొండ, గుంటూరు ప్రాంతా లలో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా జడ్జిగా ఎంపికైన అబ్రహంను పలువురు అభినందిస్తున్నారు.

బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలులో భారతీయ జనతా పార్టీ 43వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గిద్దలూరు అసెంబ్లీ కన్వీనర్ మంచాల బ్రహ్మేశ్వర ప్రసాద్, భారతీయ జనతా పార్టీ నాయకులు పాతకోట బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. నరేంద్ర మోడీ సారథ్యంలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని మునుముందు ఇంకా సాధిస్తూనే ఉంటుందని అసెంబ్లీ కన్వీనర్ మంచాల బ్రహ్మేశ్వర ప్రసాద్ అన్నారు. అలానే స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా ప్రజలకు సేవా కార్యక్రమాలు అందిస్తున్న మేమున్నం సేవా సమితి అధ్యక్షుడు చల్ల అశోక్‌రెడ్డిని, విలేజ్ ఫోర్స్ అధ్యక్షుడు శశి కుమార్‌రెడ్డిని భారతీయ జనతా పార్టీ నాయకులు సన్మానించారు. మేమున్నాం సేవా సమితి చేస్తున్న రక్తదాన కార్యక్రమాలను విలేజ్ ఫోర్స్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు చేస్తున్న కృషిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో డి నాగయ్య, కె. చంద్రశేఖర్, వేణు, నారాయణ, రమేష్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన ఎస్‌బీఎన్‌ఆర్‌ఎం విద్యార్థులు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు పట్టణంలోని ఎస్‌బిఎన్‌ఆర్‌ఎం పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయిలో బహుమతులు కైవసం చేసుకున్నారు. అమరావతి జాతీయ ఒలంపియాడ్ పోటీలలో తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 100 విద్యాసంస్థలు పాల్గొనగా కొమరోలుకు చెందిన ఎస్‌బిఎన్‌ఆర్‌ఎం పాఠశాల విద్యార్థులు సత్తా చాటి బహుమతులు గెలుచుకున్నారు. 8వ తరగతి చదువుతున్న శరణ్య రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన హ్యాండ్ రైటింగ్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి ప్రముఖుల చేత రూ.1,000 నగదు బహుమతి, షీల్డ్, సర్టిఫికెట్ అందుకున్నది. 3వ తరగతి చదువుతున్న రేనిత్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన హ్యాండ్ రైటింగ్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి ప్రముఖుల చేత షీల్డ్, సర్టిఫికెట్ అందుకున్నది. 9వ తరగతి చదువుతున్న షాబీరా బాను రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి ప్రముఖుల చేత షీల్డ్, సర్టిఫికెట్ అందుకున్నది. ముగ్గురు విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బందుగుల నారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయులు బందుగుల సుబ్బారెడ్డి, రేవతిలు అభినందించారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు లక్ష్యంగా ఫ్యామిలీ ఫిజీషియన్

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వైద్యాధికారి బి మధు శంకర్ అన్నారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల శంకరాపురం గ్రామంలో డాక్టర్ వైఎస్‌ఆర్ హెల్త్ క్లినిక్ నందు గురువారం ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మేర మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా 67 రకాల మందులు, 12 రకాల టెస్టులు నిర్వహించి మందులు ఉచితంగా అందిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతా ల్లోని ప్రజలు ఈ వైద్య శిబిరాలకు వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఎస్ కే యం యం సుభాని, సిహెచ్‌ఓ కోడూరి శశి, ఏఎన్‌ఎం ప్రియదర్శిని, ఆషాలు తదితరులు పాల్గొన్నారు.

104 సేవల ప్రారంభం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : గొట్లగట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో భాగంగా ఏర్పాటు చేసిన 104 వాహనాన్ని గురువారం గొట్లగట్టు సర్పంచి పెరికే సుక్ దేవ్ జెండా ఊపి ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ 104 ద్వారా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు వైద్యాధికారి పృథ్వీరాజ్ మాట్లాడుతూ 104 వాహనం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లోకి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మాజీ సర్పంచి పాదిలి తిరుపతయ్య నాయకులు ఉడుముల పెదకాశిరెడ్డి వేముల తిరుపతయ్య వైద్యాధికారి నరేంద్ర కుమార్ హెచ్ ఈఓజి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహిళా అభివృద్ధి వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

వైఎస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మహిళాభివృద్ధికి జగనన్న ప్రభుత్వం కృషి చేస్తుందని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన కొనకనమెట్ల లోని కళ్యాణ మండపంలో గురువారం జరిగిన వైయస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ మహిళా పక్షపాతి ప్రభుత్వం గా జగనన్న ప్రభుత్వం నిలుస్తుందని గుర్తు చేశారు. కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని తిరిగి నాగార్జున రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన వైయస్సార్ కాంతి పదం ఏపిఎం గోపాలకృష్ణ మాట్లాడుతూ మండలంలోని 846 గ్రూపులకు 7 కోట్ల 76 లక్షల మంజూరయ్యాయని గ్రూప్ సభ్యుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. సభ్యులందరూ తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించి గ్రూపులు బలోపేతం చేయాలన్నారు. అనంతరం 7 కోట్ల76 లక్షల చెక్కును మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. థాంక్యూ జగనన్న అంటూ మహిళా సభ్యులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణ, జడ్పిటిసి సభ్యుడు ఏడుకొండలు, వైకాపా మండల కన్వీనర్ ఎం శంకర్‌రెడ్డి, ఎంపీడీవో జనార్ధన్ సర్పంచ్ లక్ష్మీ తిరుపతమ్మ, మండలం మహిళా సమైక్య అధ్యక్షురాలు దీనమ్మ, సీసీలు ఎజ్రా రామయ్య, రాజయ్య, వెంకటరెడ్డి, సురభయ్య, వివోఏలు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళ అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని మారెళ్ళ గ్రామానికి చెందిన పోకూరి లక్ష్మి (28) అనుమానాస్పదంగా మృతి చెందడం పట్ల కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఎల్ సంపత్ కుమార్ గురువారం తెలిపారు. మారెళ్ళ గ్రామానికి చెందిన పోకూరి ప్రభుకు కర్నూలు జిల్లా ఆదోని పట్టణానికి చెందిన లక్ష్మితో 10 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ముగ్గురు సంతానం కలరు. రెండు సంవత్సరాలుగా వీరిద్దరి మధ్య కుటుంబ కలహాలతో గొడవ పడుతున్నారు. తిరుపతి జిల్లా తడ పట్టణంలోని శ్రీ సిటీకి బేల్దారి పనుల నిమిత్తం కూలి పనులకు వెళ్లారు. ఈ నెల నాలుగవ తేదీన ఇద్దరి మధ్య గొడవ పడగా మనస్థాపం చెందిన లక్ష్మీ తన నివాసంలో ఉరివేసుకొని మృతి చెందింది. దీంతో భర్త ప్రభు ఉదయాన్నే తన స్వగ్రామమైన మారెళ్ళకు తీసుకువెళ్లారు. లక్ష్మీ కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా గురువారం మారెళ్ళకు కుటుంబ సభ్యులు చేరుకున్నారు. లక్ష్మీ మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు బోరున విలపించారు. లక్ష్మి మృతి పట్ల తండ్రి చిన్న వీరన్న అనుమానం వ్యక్తం చేయడంతో ఎస్‌ఐ గ్రామానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన జడ్పీటీసీ

విశాలాంధ్ర-వెలిగండ్ల : దర్శి మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి జన్మదిన సందర్భంగా గురువారం జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గుంటక తిరుపతిరెడ్డి రాబోయే కాలంలో ఇటువంటి జన్మదినం వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వీరి వెంట పలువురు వైసిపి నాయకులు ఉన్నారు.

'మా నమ్మకం నువ్వే జగనన్న' వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-దర్శి : జగనన్న మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న వాల్‌పోస్టర్‌ను దర్శి శాసనసభ్యులు డాక్టర్ వేణుగోపాల్ గురువారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ గడపగడపకు వైఎస్‌ఆర్ కార్యక్రమంలో ప్రతి గ్రామంలో వెళ్లిన సందర్భంగా జగనన్న మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వేనన్న అంటూ ప్రజలు అభివాదం చేస్తున్నారని వారికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని శాసనసభ్యులు అన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నవరత్రాలలో భాగంగా పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలను అందరికీ అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిదే అని అన్నారు. అన్ని గ్రామాలలో ప్రజలు 2024 ఎన్నికల్లో వైయస్ జగన్మో హన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నారని చెప్పారు.

మూడు లక్షల సీఎం నిధి చెక్కు పంపిణీ : దర్శి మండలం బొట్లపాలెం గ్రామానికి చెందిన పోలంరెడ్డి నాగేంద్రం మూడు లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును శాసనసభ్యులు డాక్టర్ వేణుగోపాల్ గురువారం అందజేశారు. మాట్లాడుతూ రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా ఆరోగ్యశ్రీ పథకంలో బాధితులకు చెక్కులను అందజేయడం జరుగు తుందని అన్నారు. ఆరోగ్యశ్రీపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని అందువలనే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందుతుందని పేర్కొన్నారు.

నాదెండ్ల మనోహర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పుట్టినరోజు సందర్భంగా తెనాలిలోని వారి నివాసంలో గురువారం పెద్ద దోర్నాల జనసేన పార్టీ మండలాధ్యక్షుడు కేతిన వెంకట మోహన మురళి, జనసేన పార్టీ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. దోర్నాల మండల అధ్యక్షుడు కేతిన వెంకట మోహన మురళి, జిల్లా సంయుక్త కార్యదర్శి సుబ్బారావు, గుర్రాల ప్రసాద్, చల్ల మధుసూదన్‌రెడ్డి, లక్ష్మీనారాయణతో పాటు పలువులు కార్య కర్తలు ఆయనను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

- మాజీ ఎమ్మెల్యే కందుల

విశాలాంధ్ర-తర్లుపాడు : వెనుక బడిన పశ్చిమ ప్రాంత ప్రజల శాశ్వత పరిష్కారమైన శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు, మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసేంతవరకు పోరాటం ఆగదని మార్కాపురం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని కొనకల మెట్ల మండలంముగించుకొని, తర్లుపాడు మండలం లో ప్రజా చైతన్య పాదయాత్ర కొనసాగుతుంది. ఈ పాదయాత్ర తర్లుపాడు, చెన్నారెడ్డి పల్లె, తుమ్మలచెరువు గ్రామాల మీదుగా బుడ్డ పల్లి గ్రామానికి గురు వారం రాత్రికి చేరుకుంది. ఈ పాదయాత్రకు రాష్ట్ర టిడిపి కార్యవర్గ నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య ముఖ్యఅతిథిగా పాల్గొని సంఘీభావం తెలిపారు.

నాదెండ్లకు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-దర్శి : జనసేన రాష్ట్ర నాయకులు నాదెండ్ల మనోహర్ జన్మదినం సందర్భంగా జిల్లా జనసేన లీగల్ సెల్ అధ్యక్షులు వరికోటి నాగరాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

'ఉపాస'లో అతి తక్కువ ఖర్చుతో హెల్త్ ప్యాకేజ్‌లు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాస సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అతి తక్కువ ఖర్చుతో హెల్త్ ప్యాకేజ్‌లు అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు హాస్పిటల్ వైద్యులు ప్రకటించారు. హాస్పిటల్ ఆవరణంలో గురువారం హెల్త్ ప్యాకేజ్‌కు సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేశారు. డాక్టర్లు మాట్లాడుతూ నేడు మారిన మానవాళి జీవన విధానం కారణంగా అతి చిన్న వయసులోనే ప్రజలు అనారోగ్యాగాలతో అల్లాడుతున్నా రన్నారు. ఈ పరిస్థితిని గమనించిన ఉపాస వరల్డ్ హెల్త్‌డే 2023 సెలబ్రేషన్స్‌లో భాగంగా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా శాస్వత మెడికల్ ప్యాకేజ్‌లను ప్రకటించిందన్నారు. ఈ మెడికల్ ప్యాకేజ్‌లలో మాస్టర్ హెల్త్ చెకప్ ద్వారా అన్ని రకాల రక్త పరీక్షలు, ఎక్స్‌రేలు, జనరల్ మెడిసిన్, గుండె సంబంధిత వ్యాధుల వైద్యులు కన్సల్టేషన్‌లు మొత్తం రూ.8,100 విలువైన వైద్యసేవలను కేవలం రూ.2,999కే అందిస్తున్నామన్నారు. వెల్ ఉమెన్ హెల్త్ ప్యాకేజి ద్వారా స్త్రీలకు సంబంధించిన అన్ని రకాల రక్త పరీక్షలు, ఎక్స్‌రేలు, అల్ట్రాసౌండ్ ఎబ్‌డామినల్ స్కాన్, గైనకాలజీ కన్సల్టెంట్ రూ.5,750 విలువైన పరీక్షలను కేవలం రూ.1,499కే అందించటం జరుగుతుందన్నారు. డయాబెటిక్ హెల్త్ ప్యాకేజ్ ద్వారా అన్ని రకాల బ్లడ్, యూరిన్ టెస్ట్‌లు, ఎక్స్‌రే, షుగర్ వ్యాధి వైద్యుల కన్సల్టెంట్‌లు కలిపి రూ.2,750 విలువైన వైద్యసేవలను కేవలం రూ.999కే అందించటం జరుగుతుం దన్నారు. కార్డియాలజీ హెల్త్ చెకప్ ద్వారా గుండెకు సంబంధించిన రక్త పరీక్షలు, ఎక్స్‌రేలు, గుండె వ్యాధి వైద్య కన్సల్టెంట్ కలిపి రూ.2,750 విలువైన వైద్య సేవలను కేవలం రూ.999కే అందించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యూరాలజిస్టు డాక్టర్ పోకూరి శ్రీనివాస్, జనరల్ మెడిసిన్ డాక్టర్ రాంబాబు, కార్డియాలజిస్టు డాక్టర్ చివుకుల శ్రీధర్, గైనకాలజిస్టు డాక్టర్ జోత్స్న, జనరల్ మెడిసిన్ డాక్టర్ జి.శ్రీనివాస్, క్రిటికల్ కేర్ డాక్టర్ పవన్ కుమార్, గ్యాస్ట్రోఎంట్రాలజిస్టు డాక్టర్ యు శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ కృష్ణ, కార్పోరేట్ మేనేజర్ రామకృష్ణ, బ్రాండింగ్ మేనేజర్ యజ్ఞమూర్తి పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలు అభినందనీయం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల వద్దకు వచ్చి వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఈ పథకం ఎంతో అభినందనీయమని, దోర్నాల సర్పంచ్ చిత్తూరు హారిక తెలిపారు. గురువారం పెద్ద దోర్నాల్లోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన (ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్) పల్లె పల్లెలో వైద్య సేవలు అనే కార్యక్రమానికి గురువారం శ్రీకారం చుట్టి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని చింతల వైద్యురాలు సాయి ప్రశాంతి అధ్యక్షతన పెద్ద దోర్నాల లోని ఉప ఆరోగ్య కేంద్రం నందు మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరు హారిక, మండల పరిషత్ అధ్యక్షురాలు గుమ్మ పద్మజా ఎల్లేష్, వైస్ ఎంపీపీ దర్శనం నాగయ్య, ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరు హారిక మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రభుత్వ వైద్యులు కొర్రపోలు వైద్యాధికారి డాక్టర్ శంకర్ రెడ్డి, చింతల వైద్యాధికారి సాయి ప్రశాంతిలు, గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు, దోరాల పంచాయతీ కార్యదర్శి మోహన్‌రావు, కృపాచారి, బ్రహ్మాచారి, వసుంధర దేవి, వైయస్సార్ కెపి ఎపిఎం, పోలయ్య పాల్గొన్నారు.

జీజీహెచ్‌కు క్రిటికల్ కేర్ కాంప్లెక్స్‌కు స్థల పరిశీలన

విశాలాంధ్ర-ఒంగోలు : జిజిహెచ్‌లో 50 పడకల క్రిటికల్ కేర్ కాంప్లెక్స్ కోసం ప్రతిపాదన పరిశీలనలో వుందని ఇందు కోసం స్థల పరిశీలన చేశామని, ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చాక నిర్మాణం చేపడతామని డైరెక్టర్ - డిఎంఇ డాక్టర్ సత్య వర ప్రసాద్ తెలిపారు. గురువారం జిజిహెచ్‌కి వచ్చిన ఆయన వైద్యులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.

కనిగిరిలో బూచేపల్లి శివన్న జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరిలో దద్దాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమంతుని పాడు జెడ్పిటిసి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ సమక్షంలో గురువారం బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. దద్దాల నారాయణ కేక్ కట్ చేసి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో 200 మంది విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని నిండు నూరేళ్లు సంతోషంగా ఉంటూ రాజకీయంగా ఉన్నత స్థాయిలో రాణించాలని దద్దాల నారాయణతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుకున్నారు.

గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ ప్రార్థనల్లో పాల్గొనండి

విశాలాంధ్ర-ఒంగోలు : గుడ్ ఫ్రైడే, ఈస్టర్ సందర్భముగా సెయింట్ తెరేసా ఆర్‌సిఎం చర్చి నందు జరుగు కార్యక్రమ వివరాలు గురించి ఫాదర్ డిఎస్‌పాల్ వివరించారు. స్థానిక సెయింట్ థెరిస్సా చర్చిలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవిత్ర గురువారం సందర్భంగా గురువు 12 మంది శిష్యుల పాదములు కడుగు సాంగ్యము జరుగుతుందన్నారు. ఆ తరువాత దివ్యసత్ప్రసాద ఆరాధన కొనసాగించబడుతుందన్నారు. తదుపరి నాలుగు గంటలకి క్రీస్తు శ్రమలను స్మరించు కుంటూ బహిరంగ శిలువ మార్గము సెయింట్ తెరెసా చర్చి నుండి ఆర్టీసి బస్టాండ్ వరకు ప్రదక్షిణగా వెళ్ళి, మళ్ళీ తిరిగి ఆర్‌సిఎం చర్చి ఆవరణకు భక్తి శ్రద్ధలతో, ప్రత్యేకమైన ప్రార్ధనలతో తిరిగి తీసికొని రావటం జరుగు తుందన్నారు. పవిత్ర శనివారం రోజున రాత్రి 11 గంటలకు క్యాండిల్ సర్వీస్‌తో మొదలై పవిత్ర దివ్యబలి పూజతో ప్రభువు ఉత్థాన మహోత్సవాన్ని కొనియాడతారు. కావున భక్తులందరు ఈ కార్యక్రమములలో భక్తి శ్రద్ధలతో పాల్గొనవలసిందిగా సెయింట్ తెరేసా ఆర్‌సిఎం చర్చి విచారణ గురువు డిఎస్‌పాల్, ఫాదర్ రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమములో చర్చి సంఘ పెద్దలు బొంతు ఆనంద రావు పాల్గొన్నారు.

పౌష్టికాహారం, చీరెలు పంపిణీ

రోటరీ క్లబ్ అధ్యక్షులు మాలె రంగారెడ్డి

విశాలాంధ్ర-సింగరాయకొండ : రోటరీ క్లబ్ అధ్యక్షులు మాలె రంగారెడ్డి మనవడు మాలె భవేష్ పుట్టినరోజు సందర్భంగా గురువారం సోమరాజు పల్లి పంచాయతీ, అప్పాపురం ఎస్టీ కాలనీలోని అంగనవాడి కేంద్రం పరిధిలో చిన్నారులకు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాలె రంగారెడ్డి మాట్లాడుతూ రోటరీ డిస్ట్రిక్ట్ -3150 తీర్మానం ప్రకారం ఏప్రిల్ నెలలో తల్లి పిల్లల ఆరోగ్యముపై సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని దీనిలో భాగంగా తమ కుటుంబ సమేతంగా తన మనవడు పుట్టినరోజు వేడుకలు పిల్లలు, తల్లులు, గర్భిణీల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉన్నదన్నారు. రోటరీ క్లబ్ పబ్లిక్ ఇమేజ్ సభ్యులు జెట్టి చంద్ర శేఖర రెడ్డి, కార్యదర్శి పంతగాని వెంకటేశ్వర్లు అంగన్వాడీ సూపర్ వైజర్ షేక్ రిజ్వనా పాల్గొన్నారు.

ఘనంగా బూచేపల్లి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : దర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు గురువారం చీమకుర్తికి తరలి వెళ్లారు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు సందర్భంగా కేకు కోసి అభిమానులకు పంచిపెట్టారు. చీమకుర్తికి తరలి వెళ్లి దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివ ప్రసాద్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, పుష్ప బొకేలు అందజేసి ఆయనను సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వైసీపీ మండల కన్వీనర్ సూది దేవర అంజయ్య. జడ్పిటిసి తాతపూడి మోజేష్ రత్నం రాజు, వైసిపి మండల యూత్ అధ్యక్షులు ఇరుగుల కొండారెడ్డి, ఆంజనేయ డైరీ ఎండి ఎనుముల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుస్థిర పాలన అందించాలి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుస్థిర పాలన అందించాలని లక్ష్యంతో మార్గదర్శకలను జారీ చేసిందని దోర్నాల ఎంపీడీవో నాసర్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఎమ్మార్సీ భవనంలో అన్ని శాఖల అధికారులతో, అన్ని సచివాలయ సిబ్బందితో సమావేశ నిర్వహిం చారు. ఎంపీడీవో నాసర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుస్థిర ప్రభుత్వం అందిం చాలని, లక్ష్యంతో 17 రకాల లక్ష్యాలను ఇవ్వటం జరిగిందని తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ నాయక్ మాట్లాడుతూ ముఖ్యంగా బడి ఈడు పిల్లలందరూ 100 శాతం బడికి వెళ్లే దిశగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సుస్థిర సమాజం ఏర్పరాలంటే ప్రతి ఒక్క అధికారి తమ వంతుగా కృషిచేసి సమాజంలోని ప్రజలను మమేకం చేస్తూ భౌగోళిక పరిస్థితులు ,ఆర్థిక పరిస్థితుల గురించి చక్కగా వివరించి వారికి కావలసిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం పోలయ్య, ఎంఈఓ మస్తాన్ నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి జవహర్లాల్ నాయక్, హౌసింగ్ ఏఇ గోపి, డాక్టర్ సయ్యద్ నయాజ్, మండల పరిధిలోని గ్రామ సచివాలయ పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రైతు సంఘం బృందం గుండ్లకమ్మ జలాశయం సందర్శన

విశాలాంధ్ర-మద్దిపాడు : మండల పరిధిలోని గుండ్లకమ్మ జలాశయాన్ని రైతు సంఘం బృందం గురువారం సందర్శించడం జరిగింది. మండల పరిధిలోని గుండ్లకమ్మ ప్రాజెక్టులో గత గత సంవత్సరం సెప్టెంబర్ నెల31 వ తేదీన వరకు 3.40టీఎంసీల నీరు ఉంది ఆ రోజు రాత్రి మూడో గేటు కొట్టుకుపోవటంతో భారీగా నీరు సముద్రం పాలయిన విషయం విధితమే. బృందం సభ్యులైనటువంటి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ ప్రకాశం జిల్లా రైతు సంఘం కార్యదర్శి వడ్డే హనుమ రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేవండ్ల శ్రీనివాసరావు, రైతు సంఘం ప్రతినిధి బృందం ప్రాజెక్టు క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో కెవివి ప్రసాద్ మాట్లాడుతూ గుండ్లకమ్మ ప్రాజెక్టు మూడో నెంబర్ గేటు తుప్పుబట్టి నీరు సముద్రం పాలు కావడంతో జలాశయంలో పూర్తి స్థాయిలో నీటిమట్టం తగ్గిపోయిందని ఆయన అన్నారు. జలాశయం పూర్తి నీటిమట్ట సామర్థ్యం 3.78 టీఎంసీలు కాగా ప్రస్తుతం జలాశయం నందు 1.6 టీఎంసీలు మాత్రమే నీటి నిల్వ ఉందని దీనికి కారణం అధికారులు ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ఆయన అన్నారు. గతంలో గేటులు నిర్మాణ విషయమై కాంట్రాక్టర్కు అప్పు చెప్పగా 98 లక్షల గానం ఇంకా 66 లక్షలు ఇవ్వవలసి ఉండగా ఆ కాంట్రాక్టర్ మూడో గేటు నిర్మాణం చేపట్టేందుకు ముందుకు రాకపోవడమే ప్రధాన సమస్య ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడమే అని ఆయన అన్నారు ఇప్పటికైనా ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజాప్రతినిధులు అధికారులు కళ్ళు తెరిచి ప్రభుత్వానికి సక్రమమైన నివేదికను పంపి నిధులు మంజూరు అయ్యేవిధంగా చూడవలసిన బాధ్యత వారిపై ఉందని ఆయన అన్నారు. ప్రకాశం జిల్లా రైతు సంఘం కార్యదర్శి వడ్డే హనుమ రెడ్డి మాట్లాడుతూ గుండ్లకమ్మ జలాశయం సామర్థ్యం 3.8 9 టీఎంసీలు కాగా 1.8 టీఎంసీలు నీరు డెడ్ స్టోరేజ్ కాగా దాని కన్నా కూడా 1.6 పిఎంసీలుగానే ప్రస్తుతం నీటి నిల్వలు ఉన్నాయని ఆయన అన్నారు రాబోయే కాలంలో గుండ్లకమ్మ జలాశయం పై ఆధారపడినటువంటి గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి ఏర్పడే పరిస్థితి ఉందని ఆయన సూచించారు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పుడు కైనా బడ్జెట్లోనే సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ విషయమై నిధులు మంజూరు చేసినట్లయితే త్వరగా తిన గేట్లు నిర్మాణం చేపట్టేందుకు అవకాశం ఉంటుందని తద్వారా జలాశయంలో నీటి నిలువలు పెంచేందుకు అవకాశం కలుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడం వల్ల రాబోయే సాగుకు అనేక ఇబ్బందులు ఏర్పడతాయని ఆయన తెలియజేశారు. ఇదే విధంగా ప్రభుత్వం లోనూ అధికారులను మార్పు రానట్లయితే రాబోయే కాలంలో ప్రజానీకాన్ని కూడగట్టి ఉద్యమం చేసే పరిస్థితి ఏర్పడుతుందని ఈ సందరేగా ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది కార్యక్రమంలో నల్లూరి మురళి టీవీ శేషారావు నాగేంద్రబాబు రామయ్య పాల్గొన్నారు.